A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 153 ఆదివారం 31 డిసెంబర్ 2023 పేజీలు 4. వేల :4 /

## చాణక్య స్ట్రాటజిస్ సర్వే ప్రకారం..

# ఏపీ ఎన్నికల్లో గెలిచేదెవరు ?

ఆంధ్రప్రగతి అమరావతి డిసెంబర్30:
ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇందులో వైసీపీ వర్సెస్ విపక్షాల పోరు తప్పదని తేలిపోయింది. ఐదేళ్ల వైసీపీ పాలనకు ప్రజలు ఇవ్వబోతున్న తీర్పులో ఈసారి ఎవరు గెలవబోతున్నారు?, ఎవరు ఓడిపోతున్నారు ? జిల్లాల్లో పరిస్థితి ఎలా ఉందన్న అంశాలపై ప్రజాభిప్రాయంతో చాణక్య స్ట్రాటజీస్ అనే సంస్థ తాజాగా సర్వే రిపోర్టు వెల్లడించింది. దీని ఫలితాలు ఏపీలో టీడీపీ-జనసేన కూటమి వల్ల భారీ ప్రయోజనం ఉండబోతున్నట్లు తేల్చాయి.

రాష్ట్రంలోని 175 సీట్లపై గత కొన్ని రోజులుగా తాము చేసిన సర్వే ఫలితాల్ని చాణక్య స్ట్రాటజీస్ ఇవాళ వెల్లడించింది. ఇందులో టీడీపీ-జనసేన కూటమి ఏకంగా 115 నుంచి 128 సీట్లు గెల్చుకునే అవకాశం ఉన్నట్లు తేలింది. అధికార వైసీపీ కేవలం 42 నుంచి 55 సీట్లు మాత్రమే సాధించే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తంగా 18 సీట్లలోనే హోరాహోరీ పోరు ఉన్నట్లు ఈ సర్వే ఫలితాలు వెల్లడించాయి. అయితే రాష్ట్రంలో ఈ మూడు పార్టీలు కాకుండా ఇతరులకు 4 నుంచి 7 సీట్లు దక్కే అవకాశం ఉందని కూడా తెలిపింది.

ఈ సర్వే ప్రకారం ఉమ్మడి జిల్లాల వారీగా చూసుకుంటే శ్రీకాకుళంలో పది సీట్లకు టీడీపీ-జనసేన కూటమికి 8, వైసీపీకి 2 సీట్లు రానున్నాయి. విజయనగరంలోని 9 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 4, వైసీపీకి 4 సీట్లు వస్తుండగా.. ఓ సీటులో హోరాహోరీ పోరు ఉంది. విశాఖపట్నం జిల్లాలోని 15 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 11 సీట్లు, వైసీపీకి 2 సీట్లు వస్తున్నాయి. మరో 2 సీట్లో హోరాహోరీ ఉంటుందని తేల్చింది. తూర్పుగోదావరిలో 19 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 16 సీట్లు వైసీపీకి 2 సీట్లు, ఓ సీటులో హోరాహోరీ ఉంటుందని తెలిపింది. పశ్చిమగోదావరిలో 15 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 12, వైసీపీకి 2 సీట్లు, ఓ సీటులో గట్టిపోటీ ఉండబోతోంది.

కృష్ణాజిల్లాలో 16 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 12, వైసీపీకి 2, మరో రెండు సీట్లలో గట్టిపోటీ ఉంటోంది. గుంటూరు జిల్లాలో 17 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 12, వైసీపీకి 2, మరో 2 సీట్లలో గట్టిపోటీ ఉంది. ప్రకాశం జిల్లాలోని 12 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 8, వైసీపీకి 3, ఓ సీటులో హోరాహోరీ పోరు ఉండబోతోంది. నెల్లూరు జిల్లాలోని 10 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 6, వైసీపీకి 3, ఓ సీటులో గట్టి పోటీ ఉండబోతోంది. కడప జిల్లాలోని 10 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 4, వైసీపీకి 4, మరో రెండు సీట్లలో హోరాహోరీ ఉంటుంది.

కర్నూలు జిల్లాలోని 14 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 5, వైసీపీకి 7, మరో 2 సీట్లలో హోరాహోరీ ఉండబోతోంది. అనంతపురం



జిల్లాలోని 14 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 10, వైసీపీకి 3 సీట్లు లభిస్తున్నాయి. మరో సీటులో గట్టిపోటీ ఉంది. చిత్తూరు జిల్లాలోని 14 సీట్లలో టీడీపీ-జనసేన కూటమికి 7, వైసీపీకి 5, మరో రెండు సీట్లలో హోరాహోరీ పోరు నెలకొంది. పార్టీల వారీగా ఓట్ల శాతం చూసుకుంటే టీడీపీకి 43, వైసీపీకి 41, జనసేనకు 10, ఇతరులకు 6 శాతం లభిస్తున్నాయి.రాష్ట్రంలో ఈసారి ఎన్నికల అంశాలుగా మారబోతున్న వాటిలో తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు, వైసీపీ నవరత్నాల ప్రభావం, రాష్ట్రంలో అభివృద్ధి లేమి, గత ప్రభుత్వాలకూ-వైసీపీ ప్రభుత్వానికీ మధ్య తేడా, చంద్రబాబు అరెస్టు, వైఎస్సార్-జగన్ ప్రభుత్వాల మధ్య తేడా, కులసమీకరణాలు, టీడీపీ-జనసేన కూటమి ఏర్పాటు, గ్రామాల్లో నేతలపై పార్టీల ప్రభావం, ధరాఘాతం, ఉద్యోగులకు జగన్ ఇచ్చిన హామీలు ఉన్నాయి.

# షర్మిల తోనే నా రాజకీయ ప్రయాణం..

### ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి.!!



ఆంధ్ర ప్రగతి మంగళగిరి డిసెంబర్ 30:
ఎమ్మెల్యే పదవితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆలియాస్ ఆర్కే తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు.అభివృద్ధి చేయకుండా మళ్లీ ఓటు ఎలా అడగాలన్న ఆయన%ా% త్వరలోనే నా భవిష్యత్ ను ప్రకటిస్తానని చెప్పారు. రాజకీయాల్లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. భవిష్యత్తులో షర్మిల ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటే నడుస్తానని చెప్పుకొచ్చారు.

చంద్రబాబుపై వేసిన కేసులపై న్యాయ పోరాటం చేస్తానని తేల్చి చెప్పారు ఆర్కే. రేవంత్ కాంగ్రెస్‌లో ఉన్నా.. షర్మిల కాంగ్రెస్‌కు వచ్చినా తన పోరాటం ఆగదన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి స్వయంగా ఉన్నారు. ప్రస్తుతం సీఎం అయితే రేవంత్ రెడ్డి ఏమైనా గొప్పా? తప్పు ఎవ్వరూ చేసినా తప్పే అని చెప్పుకొచ్చారు. వైసీపీ సర్కార్ తప్పు చేస్తే వాటిపై కేసులు వేసేందుకు అయినా వెనకాడను అంటూ కామెంట్స్ చేశారు.

"వైఎస్ షర్మిలతోనే నా రాజకీయ ప్రయాణం.. షర్మిల రాజకీయాలపై నిర్ణయం ప్రకటించాక ఆమె వెంటే నడుస్తా. 2019 ఎన్నికల్లో లోకేశ్ పై పోటీ చేసి గెలిచాను. మంగళగిరి అభివృద్ధి కోసమే నన్ను గెలిపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 1200 కోట్లు కేటాయించారు సీఎం జగన్. అయితే ఆ నిధులను ఖర్చు చేసేందుకు డీపీఆర్ లు సిద్ధం చేశారు. అయితే వాటిని క్రమంగా 125 కోట్లకు కుదిస్తూ వచ్చారు. కేవలం 125 కోట్లు మాత్రమే ఇస్తూ జీవో ఇచ్చారు. ఇందుకు సంబంధించిన పనులు పూర్తి అయ్యాయి. కానీ నిధులు మాత్రం విడుదల కాలేదు. ఇదే విషయంలో ధనుంజయ రెడ్డితో చాలా సార్లు మాట్లాడినప్పటికీ డబ్బులు విడుదల కాలేదు. కాంట్రాక్టర్ల నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చింది. స్వయంగా నేనే అప్పులు తీసుకొచ్చి కొన్ని ఇచ్చాను. దుగ్గిరాల విషయంలో నిధులు కేటాయించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో నేను ఏం చేయాలి...? మరోసారి గెలవాలంటే సంక్షేమమే కాదు అభివృద్ధి చేయకుండా మంగళగిరి ప్రజలను ఏమని ఓట్లు అడగాలి..? అందుకే ఎవర్నీ నిందించకుండా పక్కకు జరిగాను. అందుకే ఎమ్మెల్యే పదవితో పాటు పార్టీకి కూడా రాజీనామా చేశాను" అని ఆర్కే చెప్పారు.

"నేను రాజశేఖర్ రెడ్డి అభిమానిని. జగన్ ను సీఎం చేసేందుకు సర్వం చేశాను. వైఎస్ షర్మిలను కలిశాను. షర్మిల రాజకీయంగా ఏదైనా నిర్ణయం తీసుకుంటే%ా% ఆమె వెంట నడుస్తా. మంగళగిరి అభివృద్ధిని టీడీపీ, వైసీపీ వాళ్లు వెళ్లి చూడొచ్చు. ఎవరేం చేశారో తెలుస్తుంది. నన్ను ఇతర పార్టీల్లోకి రావాలని చాలా మంది ఆహ్వానించారు. కానీ నేను వైఎస్ కుటుంబంతోనే ఉ..న్నా ఉంటానని వారికి చెప్పా" అని ఆర్కే క్లారిటీ ఇచ్చారు.

# తాడేపల్లికి వైసిపి ఎమ్మెల్యేలు క్యూ...

### సీఎం జగన్ ప్రసన్నం కోసం ప్రయత్నాలు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 30:
ఏపీ అధికార పార్టీ వైసీపీ ఎమ్మెల్యేలకు రోజురోజుకు టెన్షన్ పెరిగిపోతుంది. వచ్చే ఎన్నికల్లో టికెట్ల విషయంలో జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటూ ఉండడం, పెద్ద ఎత్తున మార్పులకు శ్రీకారం చుట్టడంతో, ఏ నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే సీటు గల్లంతు అవుతుందో అనే టెన్షన్ ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో నెలకొంది.ఇప్పటికే 11 నియోజకవర్గాల్లో మార్పు చేర్పులు చేపట్టగా, దాదాపు 65 నియోజకవర్గాల్లో మార్పులకు జగన్ శ్రీకారం చుట్టబోతున్నారనే వార్త ఆ పార్టీ ఎమ్మెల్యేలకు టెన్షన్ పుట్టిస్తుంది. ఇది ఇలా ఉంటే రెండో విడత ఇన్చార్జిల మార్పుకు సంబంధించిన జాబితాను విడుదల చేసేందుకు జగన్ కసరత్తు చేస్తున్నారు. సర్వే నివేదిక ఆధారంగా ఈ మార్పులకు జగన్ శ్రీకారం చుట్టారు. జనవరి రెండో తేదీన రెండో విడత జాబితా విడుదల చేయనున్నట్లు విశ్వసనీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

రీజనల్ కోఆర్డినేటర్లు ,ఎమ్మెల్యేలతో మరోసారి చర్చించి తొలి జాబితా రూపొందించాలని జగన్ భావిస్తున్నారట. దీనిలో భాగంగానే ఈరోజు పలువురు రీజనల్ కోఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలను తాడేపల్లి రావలసిందిగా జగన్ నుంచి పిలుపు వెళ్లినట్లు సమాచారం. ఈ రోజు రీజనల్ కోఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలతో జగన్ విడివిడిగా సమావేశం నిర్వహించి, సమాచారాన్ని సేకరించనున్నారట. ఆ తర్వత తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో మార్పు చేర్పులు చేపట్టారు. మిగతా స్థానాల్లోనూ మార్పు చేర్పులకు శ్రీకారం చుట్ట బోతున్నారు. కొంతమందిని వేరేచోటకి పంపి, మరికొంతమందికి సీటు ఇవ్వకుండా కొత్తవారికి అవకాశం ఇవ్వబోతున్నారు.

దాదాపు 50 నుంచి 60 స్థానాల్లో ఈ మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు వైసిపి వర్గాలు పేర్కొంటున్నాయి. ఈరోజు ఎమ్మెల్యేలు, రీజనల్ కోఆర్డినేటర్లతో జరిగి సమావేశంలో సీటు ఇవ్వని వారికి జగన్ నేరుగా ఆ విషయాన్ని చెప్పి, పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత సముచిత స్థానం కల్పిస్తామని, టికెట్ రాలేదనే అసంతృప్తితో ఎటువంటి తొందరపాటు చర్యలకు దిగవద్దని,



నచ్చచెప్పబోతున్నారట. దీంతో ఈ రోజు సమావేశానికి హాజరు కాబోతున్న ఎమ్మెల్యేలలో టెన్షన్ నెలకొందట. తమకు సీటు ఉంటుందా లేదా అనేది క్లారిటీ లేక పలువురు పార్టీలోని కీలక నేతలను ఆరా తీస్తున్నారు.ఒకవైపు ప్రతిపక్షాల పోరు.. మరోవైపు సొంత పార్టీ నేతల నుంచి అసమ్మతి సెగలు. ఈ క్రమంలోనే రాబోయే ఎన్నికల కోసం అభ్యర్ధులను సెలెక్ట్ చేసే పనిలో ఉన్నారు సీఎం జగన్. వై నాట్ వన్ సెవెంటీ ఫైవ్ టార్గెట్ తో ఎన్నిక రెడీ అవుతున్న వైసీపీ.. ఏ ముహూర్తాన ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేసిందో అప్పటి నుంచి పార్టీకి కష్టాలు మొదలయ్యాయి.తాడేపల్లి లోని వైసీపీ కార్యాలయం రోజూ ఆందోళన లతో అట్టుడుగుతుంది. ఇప్పటికే 11 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన వైసీపీ.. మిగతా నియోజకవర్గాల పై కూడా ఫోకస్ పెట్టింది. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యేలు తమకు వద్దంటూ పార్టీ కార్యకర్తలు ఆందోళన బాట పడుతున్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు వద్దంటూ.. కార్యకర్తలు, పార్టీ నేతలు నిరసన తెలుపుతున్నారు. అలానే చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజాకి మరోసారి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేతలు ఆందోళన చేస్తున్నారు. ఈ గందరగోళంలో ఉన్న వైసీపీకి అసంతృప్తి ఎమ్మెల్యేలు పూటకో మాట మాట్లాడుతుండడం తల నొప్పిగా మారింది.ఈ క్రమంలోనే సెకండ్ లిస్ట్ ని రిలీజ్ చేసేందుకు సీఎం జగన్ సిద్ధం అయినట్లు సమాచారం అందుతుంది. సెకండ్ లిస్టు కింద 11 మంది అభ్యర్థులు ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ లిస్ట్ లో తూర్పు గోదావరి, అనంతపురం జిల్లాల నుంచి ఉండనుందని భావిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 19 నియోజకవర్గాలకు గాను 7 నియోజకవర్గాల్లో అభ్యర్థులు మార్పు ఉండనుందని అంటున్నారు. జిల్లాలోని పిఠాపురం, పి.గన్నవరం, అమలాపురం, రామచంద్రాపురం, రాజమండ్రి రూరల్, రాజమండ్రి అర్బన్, జగ్గంపేట.. స్థానాల్లో అభ్యర్థులను మార్చనున్నారని ప్రచారం జరుగుతుంది.

అలానే ఉమ్మడి అనంతపురంలోని 14 నియోజకవర్గాలకు గాను.. నాలుగు చోట్ల అభ్యర్థులు మార్పు ఉందంటున్నారు. జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, పెనుగొండ, సింగనమల.. స్థానాల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. లిస్ట్ రెడీ అయ్యిందని.. రేపో మాపో లిస్ట్ వస్తుందనే చర్చ సాగుతోంది. లిస్టు విడుదలైన తర్వాత ఏ నేత ఉంటారు ఏ నేత వెళతారని పార్టీ అధిష్టానం అంచనా వేసుకుంటున్నట్లు సమాచారం. నేతల రియాక్షన్స్ బట్టి మూడో లిస్ట్ రిలీజ్ చేయనున్నారు. ఇక మూడో లిస్ట్ కింద 35 మంది అభ్యర్థుల లిస్టు ప్రకటించనున్నట్లు పార్టీ నేతలు ఊహిస్తున్నారు.

అయితే ఇప్పటికే ఎమ్మెల్యే ఆర్కే పార్టీకి రాజీనామా చేయగా.. రాజకీయాలకు దూరంగా ఉంటామని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రకటించారు. అదే విధంగా అధిష్టానంపై అసహనం వ్యక్తం చేస్తూ పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పార్థసారథి వ్యాఖ్యలు చేయడం కూడా సంచలనంగా మారింది. దీంతో నేతలను బుజ్జగించే పనిని రీజినల్ కోఆర్డినేటర్లకు.. సీఎం జగన్ అప్పగించినట్లు తెలుస్తుంది.

# సీఎం జగన్ పై ఎమ్మెల్యే ఆర్కే సంచలన వ్యాఖ్యలు.



ఆంధ్ర ప్రగతి మంగళగిరి డిసెంబర్ 30:
సిఎం జగన్ పై మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే సంచలన వ్యాఖ్య లు చేశారు. 1200 కోట్లు మంగళగిరి అభివృద్ధికి కేటాయిస్తానన్న ముఖ్యమంత్రి జగన్ ఒక్క రూపాయి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు.నేను రాజశేఖర్ రెడ్డి అభిమానిని%ా%రాజశేఖర్ రెడ్డి బిడ్డ షర్మిలను అభిమానించే వ్యక్తిని అని కొనియాడారు. నా రాజకీయ ప్రయాణం షర్మిల తోనేనని స్పష్టం చేశారు. ఆమె ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలోనే నేను ఉంటానని ప్రకటించారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో ఉంటే ఆ పార్టీని బలోపేతం చేయడానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే.నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని తెలిపారు. మంత్రి పదవి ఇవ్వలేదని రాజీనామా చేయాలనుకుంటే రెండేళ్ల క్రితం రాజీనామా చేసేవాడిని అని వివరించారు మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 175 సీట్లు గెలుస్తానంటున్న ముఖ్యమంత్రి జగన్%ా% నియోజకవర్గాల్లో చేస్తున్న అభివృద్ధి ఏంటో చెప్పాలని నిలదీశారు మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే. కుప్పం, పులివెందుల నియోజకవర్గాలను టార్గెట్గా పెట్టుకున్న ప్రభుత్వం మిగతా నియోజకవర్గాలను కూడా అభివృద్ధి చేయాలని కోరారు మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే.

# సీఎం జగన్ ఆదేశాలతో అమెరికాలో వైసీపీ సోషల్

### మీడియా కమిటీ నియామకం



విదేశాల్లోనూ వైసీపీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేయడంపై సీఎం జగన్ దృష్టి సారించారు. తాజాగా అమెరికాలో వైసీపీ సోషల్ మీడియా కమిటీని నియమించారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు 36 మందితో అమెరికా వైసీపీ సోషల్ మీడియా కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు. గంగిరెడ్డిగారి రోహిత్ ను ఈ కమిటీకి కన్వీనర్ గా గా నియమించారు. పల్లేటి ఆదిత్య, చిల్లా కిరణ్ కుమార్, బంకా తేజ్ యాదవ్, మైలం సురేశ్ లు కమిటీ సహ కన్వీనర్లుగా నియమితులయ్యారు. ఈ కమిటీలో సలహా బృందం, ప్రాపర్టీస్ మేనేజ్ మెంట్, నెట్ వర్క్ మేనేజ్ మెంట్, డిస్ట్రిబ్యూషన్ మేనేజ్ మెంట్, ఇన్ ఫ్లుయెన్సర్ మేనేజ్ మెంట్ విభాగాలు కూడా ఉన్నాయి.

# శిల్పా తప్పుడు ప్రచారాలు మానుకో -ఎన్.ఎమ్.డి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్30:
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చే ఆరు గ్యారెంటీలను బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టీడీపీ కార్యకర్తలు ఇంటి ఇంటికి తిరిగి ఆన్లైన్ ద్వారా ష్యూరిటీ బాండ్లు ప్రజలకు అందజేస్తుంటే,తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేరువవుతుందన్నఅక్కసుతో జీర్ణించుకోలేక ఎమ్మెల్యే శిల్పా రవి కౌన్సిలర్లు, వాలంటీర్ల ద్వారా టీడీపీ వాళ్ళు వస్తే ఓటీపీ ఇవ్వొద్దు అంటూ ప్రజల మధ్య అపోహాలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైన ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన శిల్పా రవి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, ఇక మూడు నెలలే సమయం ఉందని శిల్పా కుటుంబాన్ని తగిన బుద్ధి చెప్పడానికి నంద్యాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని,
ముఖ్యమంత్రి జగన్ నంద్యాల ఎమ్మెల్యే రవి మాదిరి ఇష్టం వచ్చినట్లు దొంగ హామీలు తాము ఇవ్వలేదని తెలుగుదేశం పార్టీ ఏదైనా సూటిగా పథకాలు ప్రకటించి ప్రజా క్షేత్రంలోకి వెళ్తున్నామని ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఓటీపీ ద్వారా ష్యూరిటీ బాండ్లు ప్రజలకు అందజేస్తున్నామని, ప్రజలు ఎటువంటి అపోహాలకు గురి కాకుండా బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో తమ తమ పేర్లు నమోదు చేసుకుని తమకు వచ్చే పథకాలకు ష్యూరిటీ బాండ్లు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మిద్దె హుస్సేనీ. దస్తగిరి. టీడీపీ నాయకులు అహమ్మద్ హుస్సేన్. అనుపూరి ఈశ్వర్. దూదేకుల సంఘం యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ రాజేష్ (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే మెగా డీఎస్సీ విడుదల చేయాలి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 30:
మెగా డీఎస్సి వెంటనే విడుదల చేయాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్ )జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. టి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టి ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు నిరుద్యోగులకు జగన్మోహన్ రెడ్డి నేను ఉన్నాను నేను విన్నాను మన ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటికీ నోటిఫికేషన్లు విడుదల చేస్తానని, అలాగే ప్రతి సంవత్సరం ఖాళీ అయ్యే ఉద్యోగాలతో కలిపి ప్రతి జనవరికి జాబ్ క్యాలెండర్లు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. 2018 డిఎస్సీ తర్వాత ఇప్పటివరకు ఒక్క డీఎస్సీ అంటే ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు పేరుతో పనులు చేసి భారీగా విద్యార్థుల సంఖ్యను పెంచామని గొప్పలు చెప్పుకునే జగన్మోహన్ రెడ్డికి ఆ విద్యార్థులకు చదువు చెప్పడానికి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ఆలోచన లేకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి పార్లమెంటులో కేంద్ర విద్యా శాఖ మంత్రి మాట్లాడుతూ 50,000 వేల ఉపాద్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రకటిస్తే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఒకరోజు 714 మరో రోజు ఎనిమిది వేలు ఒకరోజు 69 అని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని నిరుద్యోగులు అంటే రాష్ట్ర మంత్రులకు హేళనగా ఉందని తెలిపారు. బిఈడి, టిటిసి చదువుకొని రాష్ట్రంలో పది లక్షల మంది పైబడి కోచింగ్ సెంటర్లు స్టడీ హాల్స్ లో మగ్గిపోతున్నారని వీరి బాధలు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. తక్షణమే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనిపక్షంలో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డీఎస్సీ అభ్యర్థులకు తీవ్రమైన అన్యాయం చేశారని ఇప్పుడు అప్పుడు డీఎస్సీ




వస్తుందని మాయ మాటలు చెబుతూ వస్తున్నారని ఇక నిరుద్యోగులకు ఓపిక నశించినదని అన్నారు. మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇచ్చిన మాట ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయకపోతే జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి నిరుద్యోగ డీఎస్సి అభ్యర్థులందరూ పూనుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ నాయక్, ప్రకాష్,నిరుద్యోగ సంగం నాయకులు రాజివ్, ప్రశాంత్ ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను మొక్కలతో జరుపుకుందాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ముద్రించిన జనవరి వేడుకలను బొకేలతో కాకుండా మొక్కలతో చేసుకుందాం అనే పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిరెడ్ క్రాస్ యాప్ లో వాలంటీర్ గా నమోదు చేసుకున్న వారికి జనవరి 1న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచితంగా మొక్కల పంపిణీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా జనవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించిన "జనవరి ఒకటి వేడుకలు బొకేలతో కాకుండా మొక్కలతో పుస్తకాలతో జరుపుకుందాం" అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య విడుదల చేశారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ




నంద్యాల జిల్లా వైస్ చైర్మన్ ఆర్ మారతి కుమార్ కోశాధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
జనవరి ఒకటవ తేదీ నంద్యాల బొమ్మల సత్రం దగ్గర గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు,అధికారులకు శుభాకాంక్షలు తెలుపుటకు అవసరమయ్యే మొక్కల పంపిణీ కొరకై ఒక స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,రెడ్ క్రాస్ ఆప్ లో వాలంటీర్ గా నమోదు చేసుకొని ఐడి కార్డు చూపించిన వారికి ఈ మొక్కలు ఉచితంగా




పంపిణీ చేయడం జరుగుతుందని రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ కోశాధికారి నాగేశ్వరరావు తెలిపారు.ప్రజా ప్రతినిధులు దగ్గర అధికారుల దగ్గర సేకరించిన మొక్కలను పుస్తకాలను ప్రభుత్వ విద్యా సంస్థలకు పంపిణీ చేస్తామన్నారు.
ఈ సందర్భంగా ఈ క్రింది యాపు ను డౌన్లోడ్ చేసుకొని ప్రతి ఒక్కరూ ఉచితంగా రెడ్ క్రాస్ వాలంటీర్ గా నమోదు చేసుకొని ఐడి కార్డును డౌన్లోడ్ చేసుకోవాలని వారు కోరారు.

# ఈవీఎంల గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**-నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 30:
నంద్యాల జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24/7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు.
భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నంద్యాల పట్టణం టెక్కే మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును శనివారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఫైర్ సేఫ్టీ, లాక్ సిస్టమ్, కిటికీల సమీపంలో గ్యాప్ లేకుండా చూడటం తదితర అంశాలను కూడా పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించి 2030 కంట్రోల్ యూనిట్లు, 2509 బ్యాలెట్ యూనిట్లు, 2452 వివి ప్యాట్లు, అలాగే అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 1924 కంట్రోల్ యూనిట్లు, 2520 బ్యాలెట్ యూనిట్లు, 2451 వివి ప్యాట్లు మొదటి దఫా పరిశీలన పూర్తిచేసుకుని ఓటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లాకు మొత్తంగా 4893 బియులు, 4220 సియూలు, 4847 వివి ప్యాట్ లు వచ్చాయన్నారు. ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత పట్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, టిడిపి పార్టీ తరుపున శివరామిరెడ్డి , ఇండియన్ కాంగ్రెస్ పార్టీ తరుపున రియాజ్ బాషా, సిపిఎం పార్టీ తరుపున నరసింహ, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ కలెక్టర్ వెంట వున్నారు.




# వ్యాపారస్తులపై జులుం ప్రదర్శించిన బస్సు యాత్ర ఎన్.ఎన్.డి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
వైసీపీ సామాజిక సాధికార యాత్ర వ్యాపారస్తులపై జులుం ప్రదర్శించిందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్.ఎన్.డి ఫరూక్ పేర్కొన్నారు.
ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ... నిత్యం వ్యాపారంతో పట్టణానికి వచ్చి వెళ్లే ప్రజలతో రద్దీగా కళకళలాడుతూ ఉన్న గాంధీ చౌక్ సామాజిక సాధికార యాత్రతో అష్టదిగ్బంధం చేసి ప్రతి వ్యాపారస్తుడి జీవనోపాధికి గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సామాజిక సాధికార యాత్ర వలన నష్టపోయిన వ్యాపారస్తులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు.నాడు అదే గాంధీ చౌక్ నందు ప్రతి పక్షాలు వివిధ ప్రజా సంఘాలు సభలు ధర్నాలు ఏర్పాటు అనుమతించని పోలీసు అధికారులు వైసీపీ సభకు ఎలా అనుమతించారో సమాధానం చెప్పలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ముల్లా ఇలియస్.
మాజీ కౌన్సిలర్ మిద్దె హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే ఫాతిమాషేక్‌ల జయంతి వారోత్సవాల సభను జయప్రదం చేయండి.



ఆంధ్ర ప్రగతి గుత్తి డిసెంబర్ 30:
అనంతపురం జిల్లా గుత్తి పట్టణం నందలి బుడగ జంగాల కాలనీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక గుత్తి మండల అధ్యక్షురాలు తాటికొండ సుంకమ్మ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే ఫాతిమాషేక్ ల జయంతి వారోత్సవాల సందర్భంగా జనవరి 3 వ తేదీన కర్నూలు నందలి టి.జి.వి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సభను జయప్రదం చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి పిలుపునిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి చేతుల మీదుగా సమావేశ కరపత్రాలను విడుదల చేశారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు, ఆధునిక సామాజిక ఉద్యమకారులు సావిత్రిబాయి పూలే ఫాతిమాషేక్ ల జయంతి వారోత్సవాల సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాటికొండ దేవా, ఈబూది నాగమ్మ, అంజనమ్మ , జమ్మయ్య , సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం రద్దు.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 30:
నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం అనివార్య కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తాసిల్దార్ల సేవలకు ల్యాప్టాప్‌లు.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 30:
ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తాసిల్దారులు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వారి సేవలు మరింత విస్తృత పరిచేందుకు ల్యాప్టాప్ లు పంపిణీ చేసామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ అధికారుల సమీక్ష అనంతరం తాసిల్దారుల సేవలను గుర్తించి నూతన సంవత్సర కానుకగా అన్ని మండలాల తాసిల్దార్లకు జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్యలు ల్యాప్టాప్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల నూతన జిల్లాగా ఏర్పాటైనప్పటి నుండి వసతులు, సిబ్బంది కొరత ఉన్నప్పటికీ తాసిల్దార్లు ప్రజలకు సర్వీసులు అందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులను నిర్ణీతకాల పరిమితిలోగా పూర్తి చేయడంతో పాటు ప్రముఖుల పర్యటనలకు అత్యవసర సేవలు అందించడంలో కూడా రెవెన్యూ అధికారుల పాత్ర కీలకమైందన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తాసిల్దార్ లు మరిన్ని సేవలు ప్రజలు మెచ్చే రీతిలో అందించేందుకు ప్రతి మండల తాసిల్దార్ కు ల్యాప్టాప్ లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, దాసు అన్ని మండలాల తహాశీల్దార్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలోనే నంద్యాల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# సీఎం జగన్ తోనే రాష్ట్రంలో సామాజిక సాధికారత సాధ్యం.

-డిప్యూటీ సీఎం అంజాద్ బాషా. - దేశ చరిత్రలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసిన నాయకుడు లేరు. డిప్యూటీ సీఎం.

- బడుగు, బలహీన వర్గాల విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థాయిని పెంచారు జగనన్న - డిప్యూటీ సీఎం అంజాద్ బాషా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి డిప్యూటీ సీఎం అంజాద్ బాష, డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికారత యాత్ర సందర్భంగా నంద్యాల పట్టణంలోని సూరజ్ గ్రాండ్ కాన్ఫిరెన్స్ హాల్ నందు ఎమ్మెల్యేశిల్పారవిచంద్రకిషోర్రెడ్డి అధ్యకృతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఇంచార్జి మంత్రి డిప్యూటీ సీఎం అంజాద్ బాష, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నంద్యాల జిల్లా వై ఎస్సార్ సీపీ సమన్వయ కర్త ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ప్రభుత్వ సలహాదారు హబిబుల్లా, ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఆప్కోడైరెక్టర్ సుబ్బరాయుడు, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, తదితర నాయకులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు అయ్యాయని, కానీ ఇప్పటి వరకు సామాజిక సాధికారత అన్నది ఒక నినాదంగానే మిగిపోయిందన్నారు. కానీ వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో సామాజిక సాధికారతను ఒక విధానంగా మార్చి చూపారని తెలిపారు. చరిత్రలో మహామహులు, గొప్పగొప్ప నాయకులు సామాజిక సాధికారతకోసం ఎంతగా శ్రమించారో, ఉద్యమాలు చేశారో చరిత్రలో చదువుకున్నామని, గాంధీ, డా.అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను ఆదర్శాలుగా చేసుకుని జగన్ మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని చెప్పారు. సామాజిక సాధికారత సాధించే దిశలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వేసిన ముందడుగులు సామాన్యమైనవి కావని, ఓ సామాజిక విప్లవాన్నే తీసుకొచ్చాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు విద్యా సాధికారత, సామాజిక సాధికారత, రాజకీయ సాధికారత అందించారన్నారు. విద్యా సాధికారతకు ఎంతో కృషి చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. నాడు నేడు, అమ్మ ఒడి, జగనన్న గోరు ముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ దీవెన, వంటి అనేక పథకాలను అందించారని పేర్కొన్నారు. నవరత్నాలను అమలు చేసి సంక్షేమ పథకాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆర్థిక స్థాయిని పెంచారని తెలిపారు. కుల, మత, పార్టీలకు, ప్రాంతాలకతీతంగా, పారదర్శకతతో సంక్షేమపథకాలు గడపగడపకు చేరేలా చేశారని చెప్పారు. మహిళల స్వావలంబన కోసం జగనన్న అనేక పథకాలు తీసుకొచ్చారని, అన్నింటా వారికి యాభై శాతం భాగస్వామ్యం కల్పించారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి, సామాజిక సాధికారతకు నిదర్శనం అని వీటన్నిటిని ప్రజలకు తెలిపేందుకు సామాజిక సాధికార బస్సుయాత్ర చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సామాజిక సాధికారత బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు



వైఎస్సార్ ప్రభుత్వానికి, జగన్ మోహన్ రెడ్డి కి అండగా నిలవాలని కోరారు. నంద్యాలలో ఎంఎల్ఏ శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.
డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ... పేదవారికి ఇళ్ళు పంపిణీ చేసేందుకు వైఎస్సార్ ప్రభుత్వం ముందుకు వస్తే టిడిపి నాయకులు కోర్టులకు వెళ్తూ అడ్డు తగులుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రత్యక్షంగా వారి ఖాతాల్లోకి నగదు అందేలా చేశారన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు అధికారంలో ఉన్నా పేదలకు చేసింది ఏమీలేదన్నారు. పేదవారి సంక్షేమానికి తపనపడే మనసున్న నాయకుడు మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. గాంధీ, అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేసి సామాజిక సాధికారత అందించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుతో కలిసి వచ్చే పత్రికలు, చానల్స్, పవన్ లాంటి వారందరికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని, తరిమి కొట్టాలని, ఓటు పేదవానికి ఆయుధం వంటిదన్నారు. 175 స్థానాల్లో విజయం సాధించాలని అందుకు ప్రజల మద్దతు సహకారం, ఓట్లను వేసి గెలిపించాని పిలుపు నిచ్చారు



# తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి వృషభరాజముల బల ప్రదర్శన.

ఆంధ్ర ప్రగతి బండిఆత్మకూరు డిసెంబర్ 30:
నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం పెద్దదేవలాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి నెల 16వ తేదీన పెద్ద బాదుల్లాస్వామి, చిన్నబాదుల్లాస్వామి, లింగమయ్య స్వామి జాతర మహొత్సవ కార్యక్రమంలో భాగంగా పాతాలావత్ పెద్ద బాలన్న నాయక్ కుమారుడు పి.కృష్ణ నాయక్ అధ్వర్యంలో వృషభరాజముల బండలాగుడు బలప్రదర్శన పోటీలను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు పి.కృష్ణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు భాగంగా పెద్దదేవలాపురం గ్రామంలో రెండు విభాగాలుగా వృషభరాజముల (ఎద్దుల) పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు పెద్ద బండ విజేతలకు మొదటి బహుమతిగా 50వేల రూపాయలు, రెండో బహుమతి 30 వేల రూపాయలు, మూడో బహుమతి 20వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బల ప్రదర్శనలో చిన్న బండ పోటీలు 6 పండ్ల వృషభాలు బల ప్రదర్శన మొదటి బహుమతి 40000 రెండవ బహుమతి 25000 మూడో బహుమతి 20000 విజేతలకు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా సంక్రాంతి పండుగ సందర్భంగా జరగబోయే ఈ పోటీల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజేతగానిలవాలని కోరారు. ప్రవేశ రుసుము ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున చెల్లించాలి. ఈ జాతర మహొత్సవంలో 16వ తేదీన 11 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వచ్చిన ప్రతి ఒక్కరికి సౌకర్యాలు భోజనం మరియు వసతి సౌకర్యం కల్పిస్తామని నిర్వాహకులు కృష్ణనాయక్ తెలిపారు. ఈ పొటీలలో పాల్గొను ఎద్దుల యాజమాన్యం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. సంప్రదించవలసిన సెల్ నెంబరు 9948383592 ,9908698770 ,9866584243 ప్రవేశ రుసుము కొరకు సంప్రదించవలసిన నంబర్ 9908698770

# ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో నల్లమల అనే కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
నంద్యాల పట్టణంలో గల పద్మావతి నగర్ లో ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు ప్రకృతిని ప్రేమించండి పర్యావరణాన్ని రక్షించండి అనే అంశంలో అమేజింగ్ నలమల అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా అటవీ శాఖ అధికారి వినూత్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అడవులు అంతరించిపోతున్న అంతరించిపోతున్నాయని పర్యావరణ పర్యావరణ పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పర్యావరణం పచ్చదనంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని వాతావరణ కాలుష్యం నుండి కాపాడుకోవచ్చు అని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అంశంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో సందేశాత్మకంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గౌరవ డైరెక్టర్ శ్రీ జే కళ్యాణ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బాల్య దశ నుండి పర్యావరణం పైన అవగాహన కల్పించుటకు ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సనత్ కుమార్ మరియుపాఠశాల కోఆర్డినేటర్ శ్రీకాంత్ , ఏవో బాబి ఉపాధ్యాయ బృందము తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేసిన సీఎం జగన్- ఎమ్మెల్యే శిల్పా రవి.

-జగనన్న కులం మాటస్తే మడం తిప్పం.. చంద్రబాబు కులం నేను వాగ్దానాలు చేస్తాను కానీ నేరవేర్చను-ఉపముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి.

-బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది- డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా.

-బిసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాలకు, పేదలకు,మహిళలకు అన్నింటా పెద్దపీట వేసిన ప్రభుత్వం మనది - ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతమైంది. అలాగే సాయంత్రం జరిగిన బహిరంగ సభ ఉత్తేజంగా సాగింది. సభ ప్రారంభానికి ముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో ఉపముఖ్యంత్రులు అంజాద్‌బాషా, కె. నారాణయస్వామి, మాజీమంత్రి అనీల్ కూమార్ యాదవ్, కర్నూల్ ఎమ్మెల్యే ఆఫీజ్ ఖాన్ ప్రసంగించారు. వీరితో పాటు సభలో స్థానిక సంస్థల ఛైర్మన్లు, కార్పొరేటర్లు, సర్పంచులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు. సభ అసాంతం జనం కట్టుకదలకుండా ఉండటం విశేషంఅన్నారు.
సామాజిక సాధికారత అన్నది ఏడు దశాబ్దాల పాటుగా ఒక నినాదంగానే ఉండిపోయిందని జగనన్న ముఖ్యమంత్రి కాగానే అది ఒక విధానంగా మారిందని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా ఉద్ఘాటించారు. మాటలకే పరిమితమైన సాధికారతను..ఆచరణలో నిజం చేశారని వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. కానీ బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలను కష్టకాలంలో ఆదుకున్న నాయకుడు జగన్ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.
అన్ని కులాలను దగ్గరకు తీసుకున్న ప్రజానాయకుడు జగన్ అని ఇచ్చిన మాట మీద ఏనాడు నిలబడని సీనియర్ పొలిటీషియన్ చంద్రబాబు అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలను సీఎం జగన్ గుండెల్లో పెట్టుకున్న చూసుకుంటున్నాడని అన్నారు. ఆయా వర్గాలను వాడుకుని, తర్వాత అవమానించి, చులకనగా చూడటం చంద్రబాబు నీచరాజకీయమని మండిపడ్డారు.విద్యా,వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి.. సీఎం జగన్పేద వర్గాల కుటుంబాల్లో వెలుగులు నింపారని అన్నారు. మహిళా సాధికారత విషయంలో జగనన్న వెనకడుగు వేయకుండా ప్రతి మహిళను స్వంత అక్కాచెల్లెమ్మలుగా భావించి వారి మొహాల్లో నవ్వులు చూడాలని ...వారికి ప్రత్యేకించి సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు.
"ఎంతోమంది ముఖ్యమంత్రుల్ని చూశాం. అటు ఎన్టీ ఆర్, వైఎస్సార్‌లను కలిపితే జగన్‌మోహన్‌రెడ్డి. ప్రజా సంక్షేమం విషయంలో ఆ ఇద్దరి కన్నా మరో నాలుగు అడుగులు ముందుకు వేశారు జగనన్న. జగనన్న తన సుదీర్ఘపాదయాత్రలో ప్రజల కష్టాలు చూశారు. పేదల కన్నీళ్లు తుడిచారు. వారికి భరోసా ఇచ్చారు. ధైర్యాన్ని నూరిపోశారు. ఆయన అధికారంలోకి రాగానే పేదలకోసం అనుక్షణం పనిచేస్తున్నారు. వారి ఆర్థిక, సామాజిక స్థాయి పెంచేందుకు నవరత్నాలు అందిస్తున్నారు. ఏ ప్రభుత్వం చేయని తరహాలో బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించి హామీలను పక్కాగా అమలు చేశారు" అని మాజీమంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు.
"గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని మన కళ్ల ముందు పెట్టారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి. గడప గడపకు ప్రజాపాలనను దరి చేర్చారు. పేద,బడుగు,బలహీనవర్గాలు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుకునేలా చేయడం ద్వారా వారి ఆర్థిక,సామాజిక స్థాయిని పెంచారు జగనన్న. అగ్రవర్ణాలతో సమానంగా అణగారిన వర్గాలు ఎదిగేందుకు.. సామాజిక న్యాయం లక్ష్యంగా ఎన్నో అవకాశాలు..బడుగు,బలహీనవర్గాలు పేదరికం నుంచి బయటపడేందుకు ఎన్నో సంక్షేమపథకాలు..జగనన్న సమర్ధపాలనకు నిదర్శనాలు.




తెలుగుదేశం పార్టీకి మైనార్టీలు,బీసీ,ఎస్సీ,ఎస్టీలు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకొస్తారు. ఆయా వర్గాల ప్రజలను ఓటు బ్యాంకుగానే వాడుకుని, వదిలేసే రకం చంద్రబాబు. ప్రజలను మభ్యపెట్టడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. నంద్యాలలో మెడికల్ కాలేజీ రాకుండా అడ్డుకున్నవారు టీడీపీ వారు. ఈరోజు నంద్యాలలో మెడికల్ కాలేజీ వచ్చింది. 150మంది విద్యార్థులు చదువుకుంటారు. నంద్యాల జిల్లా అయింది. అనేక ప్రభుత్వకార్యాలయాలు నూతన భవనాలతో కళకళలాడుతున్నాయి" అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు.
"మనం పేదరికం నుంచి బయటకు రావాలి. కష్టాల నుంచి బయటకు రావాలి. నష్టాలనుంచి బయటపడాలి. మనలాంటి బడుగు,బలహీన,పేదల ప్రజలకు సాయం అంటూ చేస్తే దేవుడే చెయ్యాలి. ఆ దేవుడు లాంటి మనిషి జగనన్న మనకు అన్ని విధాలా సాయం చేస్తున్నాడు. నేనున్నానంటూ భరోసానిస్తున్నాడు. ధైర్యాన్ని నూరిపోస్తున్నాడు. చంద్రబాబు హయాంలో ఒక్క స్కూలు కట్టలేకపోయాడు చంద్రబాబు. 34వేల స్కూళ్ల రూపురేఖలు మార్చేసాడు జగనన్న. అమ్మ ఒడి పథకంతో తనే మన పిల్లల్ని చదివిస్తున్నాడు. మన పిల్లలు ఇంగ్లీషు మీడియం చదువులు చదువుతున్నారని ఆ ఘనత వైయస్‌ఆర్సీపీ ప్రభుత్వానిదే" అని ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ కొనియాడారు



# నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి.

### -శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు.

### -నిబంధనలకు లోబడే వేడుకలు జరుపుకోవాలి.-జిల్లాఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:
డిసెంబర్ 31 తేదీ రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే కొత్త ఏడాది వేడుకలు జరుపుకోవాలి.న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు రెండు రోజుల ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి.మరియు సీసీ కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి.మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు.వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు.అవుట్- డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికీ అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు.మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి దిశ పోలీసులు మరియు జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు.వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు.శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలనుతీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు.నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పాటించాల్సిన నిబంధనలను ఆయన ప్రజలకు వివరించారు. 31వ తేదీన రాత్రి 01 గంటల తరువాత ప్రజల గుంపులు గుంపులు తిరగడం కానీ, ఒకే ప్రదేశంలో ఉండడం కాని చేయకూడదన్నారు. రాత్రి వాహనాల తనిఖీలు ఉంటుందని, మద్యం సేవించడం గాని ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం గానీ, నేషనల్ హైవే పై బైకు రేస్ చేయడం చేస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి కేక్ కటింగ్ కార్యక్రమాలు వీధులలో లేదా రోడ్ల పై చేయకూడదన్నారు.
కేక్ కటింగ్ చేయాలనుకునే వారు తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఎటువంటి ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు పబ్లిక్, ప్రైవేట్ ప్రదేశాలలో నడుపుటకు అనుమతి లేదన్నారు. ఏదేని కార్యక్రమాలు చేయుటకు ముందస్తుగా పోలీసుల పర్మిషన్ పొందాలన్నారు. లేనిచో చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ లచే రాత్రిళ్ళు గస్తీ నిర్వహిస్తామని, సోషల్ మీడియా లో



అభ్యంతకరమైన, అసభ్యకరమైన అంశాలు పోస్ట్ చేయరాదన్నారు.
31వ తేదీ రాత్రి యువత తాగిన మైకంలో అత్యుత్సాహం ప్రదర్శించకుండా వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పట్టణంలో వివిధ కాలనీలలోని వీధి దీపాలను ధ్వంసం చేయడం గాని ప్రభుత్వ సంస్థల ఆస్తులకు నష్టం కలిగించడం గాని చేస్తే కఠిన చర్య తప్పవన్నారు. ఈ సంవత్సరం వేడుకల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లప్త వైఖరి విడనాడాలి

ఎమ్మిగనూరు
అంగన్వాడి సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ నిర్లప్త వైఖరి విడనాడాలని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు గోవిందు రాముడు ఏఐటీయూసీ నాయకులు తిమ్మ గురుడు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బి గోవర్ధనమ్మ డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 19వ రోజు సమ్మె సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ సచివాలయాల ముందు ధర్నా నిర్వహించారు. మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాజెక్టు సిడిపిఓ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి సెంటర్లకు బలవంతంగా సచివాలయ సిబ్బందిని పొదుపు మహిళా సంఘాల మహిళలను సెంటర్లని నిర్వహణకు పంపడాన్ని తీవ్రంగా ఖండించారు. 19 రోజులుగా సమ్మె జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో బలవంతపు సెంటర్ల నిర్వహణకు ప్రయత్నించడాన్ని సమ్మెను పక్కదో పట్టించేటువంటి చర్యగా వారు అభివర్ణించారు. అంగన్వాడీ వర్కర్ల పని చిన్నపిల్లలకు విద్య, ఆహారం అందించటంతో పాటు గర్భవతులకు బాలింతలకు వారు చేసేటువంటి సేవను గుర్తించకపోవడం దురదృష్టకరమని వారు ఆరోపించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి వర్కర్ల సమస్య పరిష్కారంలో జోక్యం చేసుకోవాలని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు మంత్రుల వల్ల కాలయాపన తప్ప చర్చల్లో ఫలితం లేదని వారు ఆరోపించారు రోజురోజుకు సమ్మె ఉధృతం కావడం తప్ప సమ్మె నుండి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు వెనుక్కు వచ్చే ప్రసక్తే లేదని అన్నారు. అందువల్ల ఉద్యోగులకు ఉద్యోగులకు మధ్య గొడవలు సృష్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. సమస్య పక్కదో పట్టడం తప్ప ఇది సమస్యకు పరిష్కారం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున సిడిపిఓలు సూపర్వైజర్లు సచివాలయ సిబ్బంది పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం యొక్క కుట్రపూరితమైన ప్రయత్నాలను తిప్పికొట్టాలని



కోరారు. ఈరోజు ఎమ్మిగనూరు ప్రాజెక్టు సీడీపీఓ సచివాలయం కార్యదర్శి వారికి వినతి పత్రాలు సమర్పించి ధర్నాలు నిర్వహించారు అంగన్వాడీల సమస్యకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాళ్లు నీరజ నాగలక్ష్మి, సునీత గౌసియా గ్రేసమ్మ, సుమిత్ర మేరీ జయమ్మ, బండాలతా పుష్పవతి పార్వతి తులసి శైలజ శంషాద్ భాను రాగమ్మ పాల్గొన్నారు

# జగన్ టార్గెట్ గా ప్రధాని మోడీకి పవన్ లేఖ..!



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 30:
ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ టీడీపీ-జనసేనతో కలిసి వెళ్లేందుకు బీజేపీ అడుగులు వేస్తోంది. ఈ విషయంలో బీజేపీని ఒప్పిస్తానన్న పవన్ ఆ మేరకు దారికి తెచ్చేశారు. ఈ క్రమంలో ఓ కీలక అంశంపై ఇవాళ ప్రధాని మోడీకి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లేఖ రాశారు. ఈ లేఖలో ఆయన ప్రస్తావించిన అంశాలు పాతవే అయినా ఇప్పటివరకూ వాటిని బీజేపీ నేతలు ఎక్కువగా ఫోకస్ చేశారు. కానీ ఇప్పుడు పవన్ కూడా అదే విషయాలను ప్రస్తావిస్తూ కేంద్ర సంస్థలతో దర్యాప్తు కోరారు.ఏపీలో 2019 జూన్ నుంచి ఇళ్ల స్థలాల పంపిణీ, జగనన్న కాలనీల నిర్మాణం పేరుతో వైసీపీ ప్రభుత్వం వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని ఆరోపిస్తూ ఇవాళ పవన్ కళ్యాణ్ ప్రధాని మోడీకి లేఖ రాశారు. ఇందులో ఇళ్ల స్థలాల పంపిణీ కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణలో రూ.35141 కోట్ల అక్రమాలు జరిగాయని పవన్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికార వైసీపీ ప్రజాప్రతినిధే విజిలెన్స్ దర్యాప్తు కోరినట్లు పవన్ తెలిపారు. కానీ ప్రభుత్వం ఈ ఫిర్యాదును పట్టించుకోలేదన్నారు.ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూముల ధరల్ని ఎడాపెడా పెంచేసి భూములిచ్చిన యజమానులకు తక్కువ ధరలు చెల్లించి మిగతా డబ్బులు వైసీపీ నేతలు జేబుల్లో వేసుకున్నారని పవన్ ఆరోపించారు. ఈ మొత్తం ప్రాజెక్టు విలువే రూ.1.75 లక్షల కోట్లు ఉంటే ఈ ఏడాది అక్టోబర్ నాటికి 91 వేల కోట్లు చెల్లించినట్లు ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన అమలు జరుగుతుంటే వైసీపీ ప్రభుత్వం మాత్రం ఇళ్ల పథకం తమదేనని చెప్పుకుంటోందన్నారు.
వైసీపీ ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా 30 లక్షల ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చిందని, ఇందులో భాగంగా రూరల్లో సెంటు, అర్బన్ ప్రాంతాల్లో సెంటున్నర చొప్పున 29.51 లక్షల మంది లబ్దిదారులకు వీటిని ఇవ్వాల్సి ఉందన్నారు. వీటిలో 21.87 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, ఇందుకోసం 28,445 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాలుగా మార్చారని, మరో 25374 ఎకరాల్ని ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించారన్నారు. ఈ గణాంకాల్లో ఎక్కడా పొంతనలేదన్నారు.30 లక్షల ఇళ్లు కట్టిస్తామని చెబుతున్న జగన్ సర్కార్ జగనన్న లేఅవుట్లలో కేవలం 17 వేల ఇళ్లు మాత్రమే నిర్మించిందన్నారు. మిగతా చోట్ల 12 లక్షల ఇళ్లు కట్టిందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో వేల కోట్ల ప్రజాధనం వైసీపీ నేతల జేబుల్లోకి వెళ్లిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఏమార్చి వైసీపీ సర్కార్ అమలు చేస్తున్న పథకాల వల్ల ఎంత ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందో తేల్చేందుకు కేంద్ర సంస్థలతో దర్యాప్తు చేయించాలని పవన్ కళ్యాణ్ ప్రధాని మోడీని కోరారు.

# కోయిలకుంట్ల జ్యోతి పబ్లిక్ స్కూల్లో విజయవంతమైన రెడ్ క్రాస్ రక్తదాన శిబిరం.

### -72 మందికిపైగా రక్తదానం చేసిన స్కూలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు.



ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల డిసెంబర్ 30:
కోవెలకుంట్లలోని జ్యోతి సీబీఎస్సీ స్కూల్ నందు స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో దాదాపు 72 మంది ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో స్కూల్ కరస్పాండెంట్ సవిత్నాథ్ రెడ్డి, వారి సోదరులు అశోక్ రెడ్డి, మణికంఠ రెడ్డి గార్లతో పాటుగా దాదాపు 72 మంది రక్తదానం చేయడం చాలా స్ఫూర్తిదాయక విషయం అని ప్రతి ఒక్కరూ తమ తమ కార్యక్రమాలలో రక్తదాన శిబిరాన్ని కూడా జ్యోతి స్కూల్ వారి మాదిరిగా స్ఫూర్తిగా తీసుకోవాలని దస్తగిరి తెలిపారు.
సవిత్నాథ్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటుగా మా పాఠశాలలో సామాజిక చైతన్యం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలస్మియా చిన్నారులకు ఉచితంగా రక్తదానం అందజేయడం జరుగుతుందని వారికి సహకరించాలని కోరిన వెంటనే మా పిలుపునందుకుని రక్తదానం చేసిన మా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు, మా ఉపాధ్యాయ బృందానికి, రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ కార్యక్రమాలు, జూనియర్ రెడ్ క్రాస్ పేరుమీద మా పాఠశాలలో నిర్వహిస్తామని చిన్నతనం నుండే విద్యార్థులకు సేవా దృక్పథం, సామాజిక స్పృహ లాంటి వాటిపై అవగాహన కలిగేలా పెంపొందిస్తామని తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు

:-ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపల్ కార్మికులనిరవధిక సమ్మెలో మద్దతుగాఇచ్చిన హామీలు ఎక్కడా జగన్మోహన్ రెడ్డి అంటూ ప్రశ్నించిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్ మాదిగ, జిల్లా మహిళాఅధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ లు మున్సిపల్ కార్మికులు సమస్యలు పై సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో చేస్తున్న 5వ రోజు సమ్మెలో భాగంగా నవ్యంద్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమాల చార్లెస్ మాదిగ ఆధ్వర్యంలో వారికి మద్దతు తెలుపుతూ సంఘీభావం తెలియజేశారు, నాయకులు వారికి అండగా సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ లు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, కార్మికులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమానం వేతనం అందేలా 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, వెంటనే జిపిఎఫ్ ఖాతాలను ఏర్పాటు చేయాలని, మునిసిపల్ ఇంజనీర్లకు జీవో నెంబర్ 7 ప్రకారం జీతాలు మంజూరు చేయాలని, కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఏర్పాటు చేయాలని, సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా ఎమ్మిగనూరు ప్రాంతంలో మునిసిపల్ కార్మికులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో భార్యకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నుండి వారి పక్షాన మేము ఉద్యమాలకు వెనకాడ బొమ్మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర యం



అర్ పి యస్ ఎమ్మిగనూరు టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్న మాదిగ, నందవరం మండల అధ్యక్షుడు మల్లేష్ మాదిగ, నవ్యాంధ్ర బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకులు మోతే రామరాజు,నాయకులు పులచింత బాలస్వామి, పూల చింత నాగన్న, ఏనుగుబాల గ్రామం చిన్నదానం, ఇబ్రహీంపురం యేసురాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు..!

### - ప్రజా పాలనతో ప్రజలకు మరింత చేరువ -ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి..

: పెద్దకడబూరు
ప్రజా పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలనను ప్రారంభించిందని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి. యువనేత ప్రదీప్ రెడ్డి . అన్నారు. శనివారం కంబళదిన్నె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ ప్రధాత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా దీవించాలన్నారు.గ్రామ సర్పంచ్ తిమ్మక్క, నరసప్ప ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ వైఎస్సీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మండల తాసిల్దార్ వీరేంద్ర గౌడ్. ఎంపీడీవో ప్రభాకర్. విఆర్ఓ సంజీవరావు స్వామి. ఏఈ మల్లయ్య. సాయికుమార్. పెద్దకడబూరు సర్పంచ్ రామాంజనేయులు.రఘురామ్. శివారెడ్డి. బోయ అల్లయ్యా.పెద్ద ఆంజనేయ. ఆర్లప్ప. ముక్కరన్న. మాజీ ఎంపిటిసి గోవింద్.చిన్న బీమ్ రాయుడు. శేఖర్ .గోపాల్. గ్రామ సచివాల సిబ్బంది తదితరు పాల్గొన్నారు





# ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం శాశ్వత అన్నదానకి విరాళం

(కౌతాళం):-
కౌతాళం మండలంలో ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థాన శాశ్వత అన్నదాన విరాళం బళ్ళారి వాస్తవ్యులు అమజప్ప,కె.రవికుమార్,కుటుంబ సభ్యులు రూ.50,000/ విరాళంగా అందజేశారు.దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం,స్వామివారి శేష వస్త్రాము,లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివలింగప్ప స్వామి,దేవస్థాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

